# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 1, ఏప్రిల్ 2024 | 8 పేజీలు


## రైతుపై హత్యాయత్నం

**పట్టా ఒకరిదైతే పాసుబుక్కు మరొకరికిచ్చిన వీఆర్వో**

**భూమికోసం గొడవపడ్డ ఇద్దరు రైతులు**

**భూ యజమానిపై డూప్లికేట్ ఆన్‌లైన్ లు పొందిన మరో రైతు కొడవలితో దాడి**

**విశాలాంధ్ర - మదనపల్లి:** మండలంలోని పాలెంకొండలో రెవెన్యూ మోసాలకు సామాన్య రైతుల మధ్య విభేదాలు తలెత్తి ఆదివారం ఉదయం గొడవలు చేసుకున్నారు. గొడవలు తారా స్థాయికి చేరడంతో ఓ రైతును మరో రైతు కొడవలితో అందరికీ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుని వివరాల ప్రకారం.. పాలెం కొండకు చెందిన రైతు బి నాగరాజు(49) కు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి ఊరికి సమీపంలో ఉంది. పక్కనే నాలుగు లైన్ల జాతీయ రహదారి వెళుతూ ఉండడంతో భూములకు అమాంతంగా రేట్లు పెరిగాయి. ఆ భూమిపై కన్నేసిన చిన్నప్ప, మురళి, చిన్నక్కలు నాగరాజా పొలాన్ని ఆక్రమించుకోవడానికి గుట్టుగా భూమిని వారి పేరుతో ఆన్లైన్ చేయించు కున్నారు. అంతటితో ఆగకుండా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నడంతో నాగరాజ అడ్డుకున్నాడు. ఇద్దరి మధ్య గొడవ జరగడంతో నాగరాజపై చిన్నప్ప మురళి కొడవళ్లతో దాడి చేసి తల, వేళ్ళు తెగ నరికి హత్యా యత్నం కు పాల్పడ్డారు. తీవ్రంగా -7లో

## రసవత్తరం రాజంపేట రాజకీయం

**అన్నమయ్య జిల్లాలో అందరి చూపు.. రాజంపేట పార్లమెంట్ పైనే.!**

**మిథున్ రెడ్డి వర్సెస్ నల్లారి**

**పట్టు కోసం టీడీపీ, హ్యాట్రిక్ కోసం వైసిపి**

**ద్వితీయ శ్రేణి నాయకులతో జోరుగా మంతనాలు**

**విశాలాంధ్ర -రాజంపేట:** రాష్ట్ర రాజకీయాలనే శాసించే అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలో రాజకీయ చదరంగంలో పావులు చకచకా కదులుతున్నాయి. అసలు పోటీ యోధులెవరో.. తేలింది. ఇక ఆట ఆరంభమైనట్టే, అధికార పార్టీ వైసీపీ నుండి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కోసం పార్లమెంట్ అభ్యర్థిగా మిధున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి బరిలో నిలిచారు. ప్రతిపక్ష పార్టీ కూటమి తరపున రాజంపేట పార్లమెంట్ -2లో

## పింఛన్లపై అపోహలు నమ్మవద్దు : కలెక్టర్

**విశాలాంధ్ర- రాయచోటిటౌన్:** పెన్షన్ల గురించి వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అవుతున్న అవాస్తవ సమాచారం నమ్మ వద్దని, అవాస్తవ సమా చారాన్ని పంపించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయించ రాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రభుత్వ అధికా రులను ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ జిల్లా లో కొంతమంది పెన్షన్ల పంపిణీ పై వివిధ వాట్సాప్ గ్రూపులలో అవాస్తవ వార్తలు పంపిస్తున్నా రని, వారిపై తగు చర్యలు తీసుకుంటా మన్నారు. ఒక రాజకీయ పార్టీ ఇచ్చిన ఫిర్యాదు మేరకే ఇంటింటికి జరగ బోయే పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్ర మం ఆగిపో యిందని ప్రచారమ య్యే ఫేక్ న్యూస్ ను లేదా అవాస్తవార్తను నమ్మవద్దని జిల్లా ఎన్నికల అధికారి ప్రజలకు సూచించారు.

## గండికోట నీటి పథకానికి కమీషన్ల గ్రహణం

**- ప్రారంభం కాని పనులు**

**- 2019లో మంత్రి 'ఆది'చే శిలాఫలకం**

**- మార్కెట్ యార్డులో పడి ఉన్న పైపులు**

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పుర ప్రజల త్రాగునీటి కష్టాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా మొదలుపెట్టిన గండికోట నీటి పథకానికి కమీషన్ల గ్రహణం పట్టిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రూ. 109. 34 కోట్లతో ఏఐఐబి (ఏసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు) నిధులతో ఈ పథకానికి 2019లోనే అప్పటి మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ పనులకు మోక్షం లభించలేదు. ఈ పనులలో భాగంగా పట్టణం లో మూడు చోట్ల ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేప ట్టాల్సి ఉంది. కొట్టంబడి ప్రాంగణంలో 10లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం, ప్రకాష్‌నగర్ ప్రాంతంలో 6లక్షల50వేలు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 7లక్షల 50వేల లీటర్ల నీటి సామర్థ్యంతో కూడిన ఈఎల్ఎస్ఆర్ -2లో

## బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయత ప్రశ్నార్థకం

**మోడీ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది**

**రాష్ట్రంలో ప్రతిపక్షం బహిరంగంగా, పాలక పక్షం రహస్యంగా పొత్తులు పెట్టుకున్నాయి**

**ఇండియా కూటమి ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ**

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** 2024 మార్చి 31వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలయన్స్ ప్రెస్మీట్ నిర్వహించింది. ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి.చంద్ర,, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.తిరుపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రెస్‌మీట్ లో మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రాబల్యం కలిగినదని, పార్లమెంటు ప్రాబల్యం కలిగినది కాదని, పార్లమెంటు చట్టాలు రాజ్యాంగ లక్ష్యాలకు అనుకూలంగా లేకపోతే, సుప్రీంకోర్టు కొట్టి వేయవచ్చని, బిజెపి పార్లమెంటులో చర్చ లేకుండా స్టాండింగ్ కౌన్సిల్ కు పంపి ఆమోదించిన, జడ్జీల నియమకం కొలీజియంపై -2లో

## కర్బూజ తోటపై అడవి పందులు దాడి

### రూ.లక్షల్లో నష్ట పోయిన మహిళా రైతు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం సరిహద్దు సమీప ప్రాంతం లోని దమ్ము పార్వత మ్మ కు చెందిన బాలిరెడ్డిపల్లి ఇందిరానగర్ పంట పొలాలపై అడవి పందులు మూకుమ్మడిగా దాడి చేసి లక్షలాది రూపాయలు నష్ట పరిచాయని దమ్ము పార్వతమ్మ కర్బూజ పంట పొలం వద్ద కన్నీరు మున్నీరుగా భోరున విలపిస్తుంది.5 ఏకరాలు కర్బూజ పంట సాగుకు మూడున్నర లక్షల రూపాయలు ఖర్చు చేసింది.కనీసం పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా రాక విలపిస్తుంది.వేసవిలో అష్టకష్టాలు పడి తెగుళ్లను సయితం ఎదుర్కొని కంటికి రెప్పలా కాపాడుకున్న కర్బూజ పంటను అడవి పందులు మూకుమ్మడిగా వచ్చి దాడి చేయడంతో పార్వతమ్మ కోలుకోలేనంత దెబ్బ తిన్నది.అడవి పందులు కర్బూజ పంట పైకి రాకుండా మంద లించేందుకు ఆమె,ఆమె కుటుంబ సభ్యులకు సాధ్యం కాలేదు. అరకొర పంట బాగా వచ్చింది,పంట విక్రయంతో వచ్చిన డబ్బుతో కొంత వరకైనా బాకీలు తీరద్దామని పెట్టుకున్న ఆశలు నిరాశలయ్యా యి. ప్రతి సంవత్సరం అడవి పందులు దాడులతో తీవ్రంగా నష్టపోయి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయి దిక్కు తెలియక ఆందోళన చెందుతున్నది.అడవి పందులు మహిళా రైతు పార్వతమ్మ పంటను వెంటాడుతున్నాయి.ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాత్రి,పగలు కష్ట పడి పంట పొలాల వద్ద కాపాలా కాచుకుని కాపాడుకున్న కర్బూజ పంటను అడవి పందులు ఒక్క సారిగా మూకుమ్మడిగా వచ్చి కర్బూజ పంటను చెల్లాచెదురు చేశాయని ఆమె విలపిస్తుంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పార్వతమ్మ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### గర్భిణికి రక్తదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక కడప రిమ్స్ హాస్పిటల్ నందు రవణమ్మ అనే ఒక గర్భవతి మహిళకు పెద్ద ఆపరేషన్ చేయడం వలన ఎక్కువ రక్త స్రావమయి ఆమెకు బీ నెగిటివ్ ఎక్కివ్వడానికి రక్తం అవసరమయి రవణమ్మ కుటుంబ సభ్యులు జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు అశోక్ నీ సంప్రదించడం జరిగింది, ఆ తదుపరి ఆయన స్పందించి ఆ మహిళకు చాలా చోట్ల తిరిగి చాలామందిని సంప్రదించి చివరకు భోగాపార్వతమ్మ బ్లడ్ బ్యాంకులో రీప్లేస్మెంట్ కొరకు రక్తదానం చేసి రవణమ్మకు కావాల్సిన బీ నెగిటివ్ తెచ్చి ఆమెకు అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ఈ యొక్క బి నెగిటివ్ బ్లడ్ కోసం చాలా అవస్థలు పడ్డామని ఎట్టకేలకు చివరికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎలాగోలా ఆమెకు కావాల్సిన బి నెగిటివ్ ని అందించామన్నారు. యువతలో రక్తదానం చేయడం మీద అవగాహన పెరగడం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ అయినా నాగార్జున, పద్మావతి, కార్తీక్, సల్మాన్, ఆయేషా పాల్గొన్నారు.

### నేడు బి.మఠంకు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: నేడు బి.మఠంకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ కుమార్ యాదవ్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టేందుకు హాజరౌతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్ తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో వారితో పాటు మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి,, వైకాపా యువ నాయకులు శెట్టిపల్లె అశోక్కుమార్ రెడ్డి(బబ్లీ), బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం ఛైర్మన్ నేలటూరు సుబ్బారెడ్డి హాజరౌతారని, మండలంలో ఉన్న వైకాపా నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారధు లు, వైసిసి కమిటీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. నేడు ఉదయం 7గంటలకు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ఇంటిటి ప్రచారాన్ని ప్రభునగర్, జింక నగర్, రవీంద్ర నగర్, దేవస్థానం టౌన్ పరిధిలోని పాతూరు, కొత్తూరులో ఇంటి టా ప్రచారం చేపడతారన్నారు.

## ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయత ప్రశ్నార్థకం

(మొదటి పేజీ తరువాయి) పెత్తనం, పౌర హక్కులను విస్మరిం చి తెచ్చిన ఎన్నికల బాండ్లు, రెండు చట్టాలను కొట్టివేసిన సందర్భంలో సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. బిజెపి భారత రాజ్యాంగ పీఠికలోని ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, ఫెడరలిజం, స్వావలంబన, సామాజిక న్యాయం, సోషలిజం, లక్ష్యాలను విస్మరించి, దేశ విభజన వైపుగా, మురికి రాజకీ యాలు, భావోద్వేక రాజకీయాలు నడుపుతోందని వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి 10 సంవత్సరాల పరిపాలన లో ప్రభుత్వ వ్యవస్థలన్నిటి విశ్వాసనీ యతను కోల్పోయే విధంగా, బిజెపి జేబు సంస్థలుగా మార్చి, ప్రశ్నార్థకం చేసిన ఘనత దక్కించు ుకున్నదని విమర్శించారు. నేడు విపక్షాలను అనిచేందుకు రాజ్యాం గ వ్యవస్థలను వాడుకునే బిజెపి చెంచా యుగం పై పోరాటం ఉమ్మడిగా చేయాల్సిన చారిత్రిక పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశా రు. రాష్ట్రంలో టిడిపి, బిజెపితో బహిరంగ పొత్తు, వైసిపి రహస్య పొత్తు, రాష్ట్ర అభివృద్ధికి ప్రమా దంగా పరిణమించిందని వారు గుర్తు చేశారు. కడప జిల్లా అభివృద్ధి పట్టించుకోని పాలక, ప్రతిపక్ష పార్టీలు జిల్లా ప్రజల కళ్ళకు గంతలు కట్టి ఓట్లు అడుగుతున్న వైనం నేడు చూస్తున్నామని వారు ఎద్దేవా చేశారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేదని, జిల్లాలో పారిశ్రామిక వాడ మూతలు పడి విలవిల లాడుతోందని, కొప్పర్తి ఇండస్ట్రి యల్ పార్క్ ఎదుగు పొదుగు లేకుండా ఉందని, చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూలన పడి పోయిందని, ప్రొద్దుటూరు, పోరు మామిళ్ల పాల ఫ్యాక్టరీలు కనుమ రుగైపోయాయని, మైదుకూరు దానా పరిశ్రమ, వనిపెంట ఇత్తడి పరిశ్రమ నిర్వీర్యం అయిపోయా యని, పులివెందుల యురేనియం ప్రాజెక్టు అక్కడి నీటిని, గాలిని విషతుల్యం చేశాయని, పాడా అవినీతితో కూరుకుపోయిందని, కడప కలెక్టర్ సంతకాలు జిల్లాలో అధికార పార్టీ పెద్దలు చేసి ఎన్ ఓసీలు సృష్టిస్తున్నారని పత్రికల్లో వార్తలు చూస్తున్నామని, ప్రైవేట్ ల్యాండ్స్ సైతం భూకబ్జాలకు గురి అవుతూ ఉంటే పి.డి.యాక్ట్ పెట్టలేని నిస్సహాయ పరిస్థితుల్లో రెవెన్యూ అధికారులు ఉన్నారని, ఇవి చాల వంటూ ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చి పేదల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములు చట్ట బద్ధంగా పెరుక్కోవటానికి చూస్తు న్నారని, స్మార్ట్ మీటర్ల పేరిట వ్యవసాయాన్ని పాలకులే సంక్షో భంలోకి నెట్టుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్, విష్ణు ప్రీతమ్ రెడ్డి, చీకటి చార్లెస్, సుజాత రెడ్డి, చిన్న కుల్లాయప్ప, శ్యామలాదేవి, అలీ ఖాన్, సలావుద్దీన్, న్యాయ వాది సుధాకర్, నాగరత్న, గౌరీ, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, సిపిఐ నాయకులు వెంకటశివ, బాదుల్లా, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్ల గ్రహణం

(మొదటి పేజీ తరువాయి) (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు) నిర్మించాలన్నది లక్ష్యం. ప్రస్తుతం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 4.8 ఎంఎల్డి తాగునీరు అవసరమైతే 3.25 మాత్రమే సరఫరా అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నా యి. ఇందుకు దాదాపు 47 బోర్లను వినియోగి స్తుండడం గమనార్హం. ఈ బోర్ల వినియోగం కోసం ఏడాదికి సుమారు రూ.1.2కోట్ల నుంచి రూ.1.5 కోట్ల వరకు విద్యుత్ ఛార్జీలు అవుతున్నాయి. దీనికి తోడు పైపులైన్లు కొట్టుకుపోవడం, లీకేజీలు ఏర్పడడం వంటి సమస్యలకు మరమ్మత్తు ఖర్చులు తడిసిమోపెడ వుతున్నాయి. వారానికి ఓమారు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో గండికోట పథకం పనులు చేపట్టి ఉంటే ఎర్రగుంట్ల ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించి ఉండేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే ఓ ప్రధాన పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సదరు కాంట్రాక్టు సంస్థ నుండి పెద్ద మొత్తంలో కమీషన్ డిమాండ్ చేయడంతో సదరు పనులు అటకెక్కాయన్న వాదన కూడా మరో వైపు బలంగా వినిపిస్తోంది. కొన్ని మాసాల క్రితం సదరు ప్రజాప్రతినిధులు ఓ మెట్టు కిందకు దిగి కొంత మొత్తం ఇచ్చి పనులు ప్రారంభించుకోవచ్చునని చెప్పినట్లు సమాచారం. అయితే పనులు జరిగే సమయంలోనైనా అదనపు మొత్తం డిమాండ్ చేసే అవకాశం ఉంటుందని భావించిన సదరు కాంట్రాక్టు సంస్థ పనులే ప్రారం భించకపోతే ఎలాంటి ఇబ్బందులు ఉండవని నిర్ణ యించినట్లు తెలుస్తోంది. పనులు సకాలంలో ప్రారం భించేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే ఎర్రగుం ట్ల పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించి ఉండేదని పలువురు వ్యాఖ్యానిస్తు న్నారు. ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణానికి 250,200, 150 డయా మీటర్ల వెడల్పు సామర్థ్యం కలిగిన హెచ్డీపీఈ పైపులను వినియోగించాలని నిర్ణయించా రు. గండికోట నుంచి ఎర్రగుంట్ల వరకు సుమారు 50 కిలోమీటర్ల మేర ప్రధాన పైపులైన్తో పాటు పురపాలిక పరిధిలో 30 కిలోమీటర్ల మేర తాగునీటి సరఫరాకు ఏర్పాటు చేయదలచిన పైపులు ఇక్కడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో దర్శనం ఇస్తున్నాయి. నాటి నుండి అవి అలాగే పడిఉన్నాయి.

## రైతు దగా కోరు ప్రభుత్వం

విశాలాంధ్ర -రామసముద్రం: వైకాపా ప్రభుత్వం రైతుదగా కోరు ప్రభుత్వమని రామ సముద్రం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఆరోపించారు ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం వైకాపా ప్రభుత్వం రైతులకు 9 గంటలు పగటి పూట నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని మాయమాటలు చెప్పి నేడు కనీసం ఏడు గంటలు కూడా ఇవ్వలేక పో తోందని మండిపడ్డారు. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం రైతులని మోసం చేసిందని దుయ్య పట్టారు అధికార దాహం కోసం రైతులను నమ్మించి నట్టేట ముంచిందని తెలి పారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు . రైతు ప్రభుత్వం గా చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఒకవైపు పంటలను కాపాడుకునేందుకు సక్రమంగా విద్యుత్తుం దక పంటలకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు రైతులు వ్యతిరేకంగా ఓటు వేసి తెలుగుదేశం పార్టీని బలపరిచేం దుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు . కార్య క్రమంలో రమేష్ రెడ్డి మట్లవారిపల్లి కృష్ణ మూర్తి జావీద్ శంకర సలీం పాల్గొన్నారు.

### జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర -కడప: వల్లూరు మండలంలోని దిగువపల్లి ముళ్లపొదల్లో శనివారం ఉదయం జూదం ఆడుతున్నట్లు పోలీసులకు సమా చారం అందడంతో ఎస్సై వెంకటరమణ తన సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేశారు. దాడిలో 9 మంది జూదరు లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1,01,000 నగదు స్వాధీనం చేసుకున్న ట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై హెచ్చరించారు.

## రసవత్తరం రాజంపేట రాజకీయం

(మొదటి పేజీ తరువాయి) అభ్యర్థిగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి పాలకొండ రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమ ణ్యం బరిలో నిలిచారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రజల్లోకి దూసుకు పోతున్నారు. ఇక ఊరూర, వీధి వీధిలో.. ఇంటింటికీ అభ్యర్థుల రాక.. కోలాహలం తప్పదని చెప్పడంలో సందేహం లేదు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంగ్రామానికి సిద్ధమవుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు, కూటమి అభ్యర్థులు ఎవరికి వారు గెలుపే లక్ష్యంగా తనదైన శైలిలో నియోజకవర్గాలలో ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా రాజంపేట పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ మిథున్ రెడ్డికి, కూటమి తరపున బరిలో నిలిచిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల మధ్య ఉత్కంఠ భరితంగా పోటీ నెలకొంది. రెండుసార్లు వైసిపి తరపున పోటీ చేసి విజయం సాధించిన మిథున్ రెడ్డి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి చరిత్రను తిరగరాయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. మరోవైపు కూటమి అధినేతలు మిథున్ రెడ్డికి చెక్ పెట్టాలనే వ్యూహంతో సౌమ్యుడైన ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బరిలోకి దింపారు. దీంతో ఒక్కసారిగా రాజంపేట పార్లమెంట్ స్థానానికి ఉత్కంఠ పోరు నెలకొంది. అదేవిధంగా రాజంపేట అసెంబ్లీ స్థానానికి వైసిపి నుండి మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పేరును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రెండు నెలలు ముందుగానే ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను చేపడుతున్న సంగతి తెలిసిందే. టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో భాగంగా గత రెండు రోజుల క్రితం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం పేరును టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటిం చడంతో ఒక్కసారిగా నిరసన జ్వాలలు మొదలయ్యాయి.

పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉన్నటువంటి నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు లకు టికెట్ దక్కకపోవడంతో వారి అనుచర వర్గం తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇటువంటి నేపథ్యంలో తమ అనుచర వర్గంతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మరోవైపు టిడిపి తరపున బరిలో నిలిచిన సుగవాసి బాలసుబ్ర మణ్యం అందరిని కలుపుకుని గెలిపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో ఎవరికి వారు బరిలో నిలిచిన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపడుతున్నారు.

## విద్యుత్‌షాకుతో భద్రాచలం వాసి మృతి

విశాలాంధ్ర-లింగాల: విద్యుత్‌షాకుతో మృతి చెందిన సంఘటన ఆదివారం మండలం లోని లోపట్నూతల గ్రామంలో చోటు చేసుకుంది. లోపట్నూతల గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్‌స్టే షన్ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ ప్రసారం కావడంతో భద్రాచలం ప్రాంతం నుంచి ఇద్దరు కార్మికులు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ సంఘటనలో సాగర్ అను వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా లక్ష్మణ్ ను మరోవ్యక్తి గాయాలపాల య్యాడరు వైద్యంకోసం లక్ష్మణ్‌ను పులివెందుల ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య సందర్భంగా తెలిపారు.

## శక్తిని ఆదా చేసుకోవాలి

విశాలాంధ్ర-రాజంపేట : శక్తి పరిరక్షణ మానవ ఉనికి యొక్క ముఖ్యమైన అంశ మని, శక్తిని ఆదా చేసుకోకుండా భవిష్యత్తులో మనుగడ సాగించడం కష్టమని, ప్రతి ఒక్కరు శక్తిని ఆదా చేసేందుకు ప్రయత్నించాలని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల అధినేత నందకిశోర్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కే జయలక్ష్మి ఆధ్వర్యంలో ఎనర్జీ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఎనర్జీ క్లబ్ వివేకవంతమైన మరియు స్థిరమైన శక్తి వినియోగం కోసం అవగాహన కల్పించడం మరియు వ్యాప్తి చేయడమే లక్ష్యమని తెలిపారు. ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల అధినేత నందకిషోర్ మాట్లాడుతూ భావితరాల కోసం శక్తిని ఆదా చేసుకోవాలని సూచించారు. భూమిపై పరిమితమైన శక్తి సరఫరా ఉందని, పునరుత్పత్తికి చాలా సమయం పడుతుందని, కాబట్టి భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉండే శక్తిని ఆదా చేయడం చాలా అవసరమని తెలియజేశారు. అనంతరం శక్తి ఆదా అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

## టీడీపీ అధిష్ఠానం నిర్ణయాన్ని పునరాలోచించాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం అధిష్ఠానం రాజంపేట టిక్కెట్ విషయంపై పునరాలోచించాలని బీసీఆర్‌కే టిక్కెట్ ఇవ్వాలని ఒంటిమిట్ట మండల టీడీపీ నాయ కులు, రాష్ట్ర కాపునాయకుడు కోనేటిశెట్టి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి వద్దు రాజంపేట ముద్దు, బత్యాల ముద్దు సుగవాసి వద్దు అనే నినాదంతో నేడు రాజంపేటలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా బత్యాల చెంగల్‌రాయుడు ఐదేళ్ల అవిశ్రాం తంగా రాజంపేట నియోజక వర్గంలో తిరిగి ఏ చిన్న కార్యక్రమ మైనా ఎవరు చనిపోయినా ఎవరు పెద్ద కర్మ చేసినా ఎవరు పెళ్లిళ్లు చేసినా రాజంపేట నియోజక వర్గంలో చావులు, దినాలు, పెళ్లిళ్లు ఇలా ప్రతి కార్యక్రమాలకు హాజరైన నాయకుడు బీసీఆర్ అని నేడు అధిష్ఠానం తెలుగుదేశం పార్టీ డబ్బులకు లొంగిపోయిందని ఇది దుర్మార్గపు చర్య అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, లోకేష్‌లు నిర్ణయాన్ని పునరాలోచించి బీసీఆర్‌కే రాజంపేట టిక్కెట్ ప్రకటిస్తే దాదాపు 30వేల మెజారిటీతో రాజంపేటలో టీడీపీ గెలుస్తుందని అలాగే రాజంపేట ఎంపీ టిక్కెట్ కూడా లక్ష మెజారిటీతో గెలుస్తామ ని అలా కాని పక్షంలో తిరుపతి, కోడూరు, రాజంపేట, కడప, మై దుకూరులో దీని ప్రభావం ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు.

## నాటు సారా బట్టీలపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-కొండాపురం: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల దొబ్బుడుపల్లి సమీపంలో నాటు సారా తయారీకి సంబంధించి 1200ఊట ధ్వంసం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందజేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ నరసింహ, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వెంకటశివ, నాగార్జున రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాక్షేమమే పరమావధి-విశిష్ట సేవలందించడమే నా విధి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజాక్షేమమే పర మాధి విశిష్టసేవలం దించడమే తన విధి అని వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొ న్నారు. ఇక ఎన్నికల నేపథ్యం లో ఆయన ఆదివారం సింహాద్రిపురం గ్రామలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీ పరిధిలో వెలసిన భానుకోటలో వెలసిన సోమేశ్వర స్వామి వారికి ఆయన పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఈ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడు తూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ కే దక్కిందన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి అన్ని రకాల సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొ చ్చామన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు బహుళ ప్రయో జనాలను కల్పిం చామ న్నారు. మహిళలు ఆర్థికం గా సామాజికంగా ఎదిగేం దుకు వివిధ రకాల సంక్షేమ పథకా లను అమలు చేశామన్నా రు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొ చ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుం దన్నారు. అన్ని రకాల పథకాలు దిగ్విజయం కావడం తో జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకు పోయిందన్నారు. మే లో జరగబోయే ఎన్నికలలో యువెందుల అసెంబ్లీ అభ్యర్థిగా వైయస్ జగన్, లోక్ సభ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లింగాల మండల ఇన్చార్జి అభిషేక్ రెడ్డి, సింహాద్రిపురం మండల ఇంచార్జ్ శివ పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరి సంక్షేమమే వైసీపీ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని ఆకాశ నగర్ ఎంపీడీవో కాలనీ తోపాటు నగరంలోని ప్రధాన వీధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే పేదలకు మంచి జరుగుతుందని కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి తనయు డాక్టర్ రమ్యాత రెడ్డి..లు అన్నారు. ఆదివారం కమలాపురం నగరంలోని ప్రధాన కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని కడప పార్లమెంటు సభ్యుడిగా అవినాష్ రెడ్డిని కమలాపురం శాసన సభ్యుడిగా పి రవి రెడ్డిని ఆయనను నన్ను మరల అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి అందజేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ఓటు వేయాలని ప్రభుత్వాన్ని ప్రజలను కోరారు. అనంతరం నగరంలోని వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్ రంజాన్ మాసం సందర్భంగా ఇస్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హాజర య్యారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమా ఓడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్. ఎన్ సి పుల్లారెడ్డి. పట్టణ కన్వీనర బాలగంగాధర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ సాదిక్ నారదరాష్ట్ర మైనార్టీ. సర్పంచుల సంఘం అధ్యక్షుడు. గంగవరం రామసుబ్బారెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఇస్మాల్ నగర కో-ఆపరేటర్ సభ్యుడు పైసల్ ఇర్ఫాన్ భాష మైనార్టీ నాయకులు జావిద్ హుస్సేన్ నూర్ ఇలాహి మాజీ జెడ్పిటిసి మస్తానయ్య పాచికలపాడు విజయేంద్ర రెడ్డి మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న. పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థికి మానవతా సాయం

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఐఐటి ఖరగ్పూర్ విద్యార్థి ఓబుల్ రెడ్డికి జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, చెన్నూరు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూ 30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మానవతా సంస్థ జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని విద్యార్థి తల్లిదండ్రుల కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులను ప్రోత్సహిం చడం మానవత సంస్థల లక్ష్యాలలో ఇది ఒకటన్నారు. విద్యార్థి తండ్రి తండ్రి చంద్ర ఓబులరెడ్డి మానవతా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్ రెడ్డి, చెన్నూరు శాఖ చైర్మన్ జయభారత్ రెడ్డి, ప్రెసిడెంట్ బార్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా రెడ్డి సురేష్ ఎన్నిక

విశాలాంధ్ర - కమలాపురం : ప్రొద్దుటూరు నగరం లోని శ్రీ వాసవి కాటన్ మర్చంట్ కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండ లాల నాయకుల ఎంపిక కార్యక్రమాలు నిర్వ హించా రు. ఈ సందర్భంగా కమలాపురం మండలం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా రెడ్డి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అంతకుముందే ఎన్నికైన నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## 50కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని గోపవరం పంచాయతీ యానాది కాలనీలో వైసీపి చెందిన 50కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి వరద పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని గెలిపించేందుకు కష్టపడి పనిచేస్తామని, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరును శాంతియుతంగా ఉంచారని అందువల్లనే తాము వైసీపిని వీడి టిడిపిలో చేరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగలేదని, పార్టీలో చేరిన వారికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. ప్రొద్దుటూరులో తెలుగుదేశం జెండా ఎగరవేయాలని, తనను ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సీఎం సురేష్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, నల్లబోతుల నాగరాజు, టిడిపి నాయకులు లక్షిరెడ్డితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజాగళం ఫెయిల్యూర్:ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం యాత్ర పూర్తిగా జనం లేక ఫెయిల్యూర్ అయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచ మల్లు మాట్లాడుతూ పుట్టిపర్తి సర్కిల్‌లో చంద్రబా బు ప్రజాగళం రోడ్ షోలో చంద్రబాబు ప్రసంగి స్తుండగానే ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోవడం జరి గిందన్నారు. చంద్రబాబు ప్రసంగాలు 2014-19 వరకు అధికారంలో ఉండి తాను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకుండా ముఖ్యమంత్రి జగన్ పాలనపై విమర్శలు చేయడం, స్థానికంగా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తప్ప తాను చేసిన అభివృద్ధి గురించి వివరించ లేదన్నా రు. వైసీపీ హయాంలో కుందూ పెన్నా వరద కాలువ ప్రొద్దుటూరుకు వస్తే దానిని సీఎం రమేష్ నాయుడు కోర్టుకు వెళ్లి అడ్డుకట్ట వేశాడని వరదరాజుల రెడ్డి స్వయంగా చెప్పారని, తన దగ్గర ఉన్న పాత వీడియోను పత్రికల వారికి చూపించారు. ఇప్పుడేమో వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వరదకు సమంజసం కాదన్నారు. ప్రజలను కూడ విమర్శలు చేశారని అన్నారు. మరి ఇప్పుడేమో ప్రజల నుండి ఓటును అభ్యర్థిస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరు ప్రజలు విజ్ఞులు అని అభివృద్ధి చేసేవారికి పట్టం కట్టాలని, అభివృద్ధి నిరోధకులకు ఆమడ దూరంగా ఉండాలన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం ముసలరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధన కిచ్చాయపల్లి మరియు హరిజనవాడల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, డాక్టర్ మార్కా రెడ్డి, డాక్టర్ బాబు, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శీను, కృష్ణయ్య, రామకృష్ణ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బయన్న, ఎల్లారెడ్డి, మునిరెడ్డి, సీతారాంరెడ్డి, లక్కినేని ఓబయ్య,గుడిమ సుధాకర్, మాజీ సర్పంచ్ బాలయ్య, బాలశౌరి, కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, రమణయ్య, ఎర్రన్న పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ చంద్రబాబుతోనే సాధ్యం

### కడప అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రం లో అభివృద్ధి నిలిచిపోయిందని పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవి రెడ్డి లు అన్నారు ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ. శ్రీకాళహస్తి లో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించి ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే బాధ్యత తీసుకుంటానని చెప్పారన్నారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం అండగా ప్రజలందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవి తాలు రివర్స్ అయ్యాయని అన్నారు. ప్రజలను సంక్షేమా భివృద్ధి వైపు తీసుకు వెళ్లే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారనరు. మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా తీసుకు పోయే బాధ్యత చంద్రబాబు నాయుడు ది అన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రయాణా నికి అనుభవం ఉన్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతా అన్న బాబు హామీ తప్పక నెరవేరుస్తారని తెలిపారు.

## క్రీస్తు పునరుత్థానమే ఈస్టర్ పండుగ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలంలోని క్రైస్తవులందరూ ఆదివారం నాడు ఈస్టర్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా అన్ని చర్చిలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. మానవాళి కోసం సిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసు క్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుంచి తిరిగి లేచిన రోజున ఈస్టర్ పండుగ జరుపుకుంటారని రెవరెండ్ ఫాదర్ విజయ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, లూథరన్ చర్చి, మిస్పా చర్చి,మద్దిరివుల చర్చిలలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి నందు రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలను ఆరాధన నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీస్తు ప్రభువు పునరుద్ధానం చేసిన రోజు ఈస్టర్ అని క్రైస్తవులంతా కూడా పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని ఆయన అన్నారు. ప్రభువు చూపించిన శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాల వారు జీవించాలని ప్రభువు శాంతి సందేశాన్ని అందించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా 40 రోజుల పాటు ఉపవాసాలు ఉన్న భక్తులు పొదుపు చేసిన ఆహార పదార్థాలు, నగదు, వస్త్రాలను పేదలకు దానం చేశారు.

## రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నారాయణస్వామి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందల పట్టణానికి చెందిన అంబకపల్లి నారాయణస్వామి కార్యదర్శిగా నియమితులయ్యారు, ఆ మేరకు నియామక పత్రాలను ఆదివారం పులివెందుల పట్టణంలో కడప లోక్ సభ వైసిపి అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తనపై అపార నమ్మకంతో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నన్ను నియమించి నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి , వైఎస్ మధుసూధన్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, బయ్యపు రెడ్డి, వేల్పుల రామలింగ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ లు ఈ అవకాశం కల్పించటంలో సహకరించిన ప్రతి శ్రేయో భిశిషికి పేరుపేరున నారాయణ స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# సాగునీరు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-లింగాల: సాగునీరు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి జగనన్న ప్రభుత్వం పాలన చేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీరు, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. గత 18 నెలలుగా సరైన వర్షపాతం లేకున్నా కూడా కరువును సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. జిల్లాలో రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకుండా సాగునీరు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్రావతి ప్రాజెక్టు, గండికోట రిజర్వాయర్లకు సంబంధించి సుమారు రూ.1200ల కోట్లు ఖర్చు చేసి ప్రజలకు పునరావాసం కల్పించడంతో ఆయా రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకునే అవకాశం కలిగిం దన్నారు. దీంతో గత మూడేళ్లుగా గండికోటలో 26టీఎం సీలు, చిత్రావతిలో 10టీఎం పీలు, పైడిపాలెంలో ఆరు టీఎంసీలు నీటిని నిల్వ చేసుకునే అవకాశం లభించిందన్నారు. అలాగే పులివెందుల, సింహాద్రిపురం, వేంపల్లె పట్టణాల అభివృద్ధికి విశేష కృషి చేశామన్నారు. లింగాల కుడికాల్వ పిబిసి కాల్వలను బలోపేతం చేసి ఆయకట్టు చివరి వరకు నీటిని తరలిస్తున్నా మని తెలిపారు. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, సాగునీటి కోసం చేసిన విశేష కషిని గమనించి వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రచారం లో విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా ఆవులస్వామి గుడిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో లింగాల మండల వైసీపీ ఇన్‌చార్జి అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా నడివీది గంగమ్మ జాతర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ని తిప్పారెడ్డిపల్లి లో 300 ఏళ్ల క్రితం ఏర్పడిన ఘనంగా నడివీదిగంగమ్మ జాతర ఉత్సవాలు కమిటీ సభ్యులు గుంటి. వేణుగోపాల్, కంచర్ల. వెంకటరమణ, సంధిబోయిన. గోవిందు యాదవ్, గౌర్రా. రాఘవేంద్ర, వేణు మయాళ్ లు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు ఆదివా రం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈసందర్భంగా గంగమ్మకు యాటలు, బోనాలు పెట్టుకొని మొక్కు బడులు తీర్చుకుంటామన్నారు. ఈ జాతరకు చుట్టు పక్కల నుండి తండోపతండాలుగా భక్తులు పోటెత్తార న్నారు. నమ్ముకు న్న వారికి అన్ని జరుగుతుండటంతో భక్తులు పోటెత్తారన్నారు.

# పాలనాదక్షకుడు చంద్రబాబు: టీడీపీ

విశాలాంధ్ర-చెన్నూరు : యుద్ధ ప్రాతిపదికన గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగులతో 1వ తారీకునే పెన్షన్‌లు పంపిణి చేయాలని రాష్ట్రాన్ని రాతియుగం నుండి స్వర్ణ యుగం వైపు నడిపించే సారథి చంద్రబాబు నాయుడు అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ పేర్కొన్నారు. ఆదివారం చెన్నూర్ లోని టీడీపీ కార్యాలయంలో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ పెన్షన్ డబ్బులు తన సొంత కాంట్రాక్టులకు ఇవ్వడం మూలంగా ఖాజానాలో సరిపడ నిధులు కొరత ఏర్పడిందన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ వాలంటీర్ లను ఎలక్షన్ ప్రచారంలో తిరగవద్దు అని చెప్పినప్పటికీ వారిని పార్టీ కార్యక్రమంలో వాడుకోవడం మూలంగా వందల మంది పైన సస్పెండ్లు, క్రిమినల్ కేసులు నమోదయ్యాయని స్పష్టం చేశారు.ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారని, ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే శక్తి ఆయనకే ఉందన్నారు. జగన్ సర్కార్ అసమర్థ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్ తో దూసుకు పోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందని, జగన్ సర్కార్ రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయన్నారు. యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారని యువత భవిత మన బాబు బాధ్యతే అని అన్నారు. వాలెంట్రీస్ అవక తవక పనులు చేయరాదని జాగ్రత్తగా ఉంటే వారిని మంచి పనులకు ఉపయోగిస్తామ న్నారు. మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు మీ జీవన ప్రయాణంలోను మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శర వేగంగా నడిపించగలడని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు మంజూరు అహమ్మద్, సుభాన్, ఖాదర్ సాహెబ్ పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్‌ను ప్రశంసించిన చంద్రబాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఓటు నమోదు, మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్ కార్యక్రమాన్ని కడప జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తు విద్యార్థి యువతలో చైతన్యం నింపుతున్న టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. శనివారం ప్రజా గలం కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరుకు విచ్చేసిన చంద్రబాబును తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిలు టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ ను పరిచయం చేశారు. జిల్లాలో విద్యార్థి యువతలో చైతన్యం నింపి తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం యొక్క అరాచక పాలన వల్ల రాష్ట్రంలో వందలాది కంపెనీలు వెనక్కి వెళ్లాయని దీనివల్ల ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోనే జగన్మోహన్ రెడ్డికి తీవ్ర వ్యతిరేకత ఉందని, చైతన్యవంతమైన యువత, విద్యార్థులు మాకు విజనరీ లీడర్ కావాలి ప్రిజనరీ లీడర్ వద్దు మై ఫస్ట్ ఓట్ ఫర్ సి బి ఎన్ అని ముక్తకంఠంతో నినదిస్తున్నారని తెలిపారు. కచ్చితంగా కడప పార్లమెంటులో ఏడు స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని అందులో విద్యార్థులు యువత కీలక పాత్ర పోషించనున్నారు. రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడమే టిఎన్ఎస్ఎఫ్ లక్ష్యమని తెలిపారు.

## ప్రత్యేక పూజలలో అవినాష్

### ఎంపీకి ఘనస్వాగతం పలికిన తుంగా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కడప పార్లమెంటు పరిధిలోని సింహాద్రిపురం మండలం రావులకొలను గ్రామంలో ఎంపీ అవినాష్ రెడ్డికి ఘనస్వాగతం లభించింది. ఇక్కడికి సమీపంలోని బానగుట్ట పుణ్య క్షేత్రంలో పరమశివునికి ప్రత్యేకపూజల నిమిత్తం వచ్చిన పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డికి ఎర్రగుంట్ల పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి తన స్వగ్రామమైన రావులకొలనులో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారి మధ్య కొద్దిసేపు ఎన్నికల అంశంపై చర్చ జరిగిం ది. తుంగా వెంట ఎర్రగుంట్ల పురపాలిక 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి ఉన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని సి ఎస్ ఐ టౌన్ చర్చి రేవరెండ్ భారత్ బాబు ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ ఆరాధన కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు ప్రత్యేక ఆరాధన తో కూడిన కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ దేవుని ఏసు ప్రభు యొక్క మహిమలను భక్తులకు తెలియపరిచారు.

## మృత్యుంజయుడు ఏసుక్రీస్తు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్రీస్తు ప్రభువుకు మరణమే లేదని ఆయన సమాధిని గెలిచి మరణాన్ని జయించారని, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాదరావు సెయింట్ జాన్ చర్చి మాసాపేట గురువులు ఫాదర్ దేవ సహాయం అన్నారు. క్రీస్తు పునరుత్థాన పండుగ సందర్భంగా శనివారం అర్ధరాత్రి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం మాసాపేట చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీస్తు ప్రభువును అనుసరించిన వారికి మరణమే ఉండదని, శారీరికంగా మరణించినను అది కొంతకాలం మాత్రమేనని! క్రీస్తు ప్రభువు మనలను మళ్లీ జీవముతో లేపేదరని, మరణమన్నది ఎప్పటికీ మన దరికి రాకుండా క్రీస్తు ప్రభువు మనతో ఉన్నాడని ఆయన తెలిపారు. విశ్వాసులందరికీ క్రీస్తు పునరుత్థాన శుభాకాంక్షలు తెలుపుతూ కేకు, కాఫీని పంచిపెట్టారు. కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ విల్సన్, ఫాదర్ నగిపోగు బాబు, డాన్ బాస్కో గురువులు ఆరోగ్యమాత జెఎంజె అమ్మగార్లు చర్చి పెద్దలు శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, మడగలం ప్రసాద్, కతోలిక విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్య క్షులు పల్లెకొండు సంపత్ మరియు ప్రధాన కార్యదర్శి చైతన్య ల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్ బి అంజాద్ బాషా గారు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 14 వ తేదీ వరకు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు, రాజ్యాంగం పై అవగాహనా, వక్తృత్వ, వ్యాస రచన పోటీలు, దళిత వాడాలలో రాజ్యాంగం పై అవగాహన కార్యక్రమం లు, మరియు పలు సేవా కార్యక్రమం లు14 రోజుల పాటు నిర్వహించ తలపెట్టడం ఆ మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విశిష్టత స్కూల్ నుంచి కాలేజీ విద్యార్థుల వరకు అవగాహనా కల్పించడం గొప్ప కార్యం అని తెలిపారు ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన ఉపాధ్యక్షులు కొమ్మాలపాటి లావణ్య, వసంత్, .దేవరపల్లి జ్ఞాన ప్రకాశం,రాష్ట్ర అధ్యక్షుడు,షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణా సంగం దివాకర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణా సంగం,వైస్సార్సీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, జఫరుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ సంఘం అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహాజన సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి రవికుమార్, సొసైటీ డైరెక్టర్లు కె ఎస్ వి వెంకట రెడ్డి, నర్సింహా, లక్ష్మీనారాయణ, రమేష్ కుమార్, రాఘవరెడ్డి, పి. శ్రీనివాసులు ఉమ్మడి కడపజిల్లా లోని జిల్లా నాయకులు,సిటీ, తాలూక ఏపీ ఎన్జీవోస్ నాయకులు,ఉద్యోగులు,పెన్షనర్లు, ఆర్టిసి ఎలక్ట్రికల్ ఉద్యోగులు పాలొగొన్నారు.జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అధ్యక్షులు, కె వి శివారెడ్డి మరియు సి ఎచ్ పురుషోత్తం నాయుడు సహకారం తో యన్ జి వో సహకార గృహ నిర్మాణ. సంఘము నూతన భవనాల సముదాయం మరియు అందరికి ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తామన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామపంచాయతీ తురకపల్లె గ్రామంలో రంజాన్ ఉపవాసాల సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నేతల 94 కుటుంబాలకు ఇఫ్తార్ విందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మైనారిటీ నేతలకు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి సుబ్రహ్మణ్యంకు అల్లా అనుగ్రహం ఉండాలని ఈ కార్యక్రమం చేశామని రంజాన్ పండుగకు ఇది పేద ముస్లిం కుటుంబాలు పండుగ జరుపుకోవాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రంజాన్ తోఫా సంక్షేమ పథకం ప్రతి ముస్లిం కుటుంబానికి అందించే వారిని వైకాపా ప్రభుత్వం వచ్చాక కనుమరుగు అయిపోయిందని ఆయన అన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని, టిడిపి కోసం పనిచేసిన ప్రతి ఒకరికి అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు చిన్నంశెట్టి వెంకట రమణ పాటు పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం తెదేపా కార్యాలయంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలో భాగంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం,మా అన్న భారీ మెజారిటీతో గెలిపించండి.అలాగే బిజెపి ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలు పోటీ చేస్తున్నారని వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపిలోకి వచ్చేవారిని ఆహ్వానిస్తున్నాము. పార్టీ కోసం పనిచేసిన వారికి మరింత ప్రాధాన్యత ఉంటుందన్నారు. సుండుపల్లి మండల ప్రజలు చూపిస్తున్న ఆదరభి మానాలకు జీవితాంతం సేవ చేసుకుంటామన్నారు. త్వరలో ప్రతి ఇంటికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వస్తారని ప్రతి ఒక్కరితో కలిసి మాట్లాడ తారని తెలియపరిచారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప, సీనియర్ నాయ కులు శివ కుమార్ నాయుడు, చప్పిడి రమేష్ నాయు డు, వెంకటేశ్వర్లు నాయుడు, రాజకుమార్ రాజు, మేకల మహబూబ్ బాషా, శివరాం నాయుడు, వెంకటరమణ, సురేష్ నాయుడు, ప్రసాద్ రాజు, చంద్రశేఖర్ రాజు, దామోదర్ నాయుడు, ఎర్రంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిట్టెం రామచంద్ర, మడితాడు బాషా,ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు నాగార్జున, జనసేన నాయకులు రెడ్డి రాణి, రామా శ్రీనివాస్, వంటేరు రాజా పాల్గొన్నారు.

## 2న బస్సు యాత్ర విజయవంతం చేయాలి : ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2 న మంగళవారం మదనపల్లి నియోజకవర్గం లోని టిప్పుసుల్తాన్ మైదానంలో జరిగే సిద్ధం బస్సు యాత్రకు రైల్వేకోడూరు నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. పార్టీకి కార్యకర్తలు, నాయకులు కీలకం అని ఎంపి, ఎమ్మెల్యే ప్రశంసలు కురిపించారు.ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమవర్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష,ఓజి శ్రీనివాసుల రెడ్డి,కొర్రెడ్డి శిద్దయ్య, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిటిసిలు పందేటి జనార్ధన్‌రాజు, రౌఫ్, ఆంజనేయులు, షఫీ, సర్పంచులు శ్రీరాం వినోద్, నాయని హరికృష్ణారెడ్డి, కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, వైసిపి నాయకులు గుంటు మడుగు శివశంకర్ రాజు, కంపరాజు నాగేంద్రరాజు, సిహెచ్ రమేష్ బాబు,తొండం రాజేంద్ర, మల్లు కృష్ణారెడ్డి సింగమాల రాజగోపాల్, వినోద్ కన్న, దామర్ల సిద్దయ్య, డివి రమణ, మారెళ్ళ చందు, కరీముల్లా, మావిళ్ల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుండి వైసీపీలో చేరిన పలువురు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పథకాలు, పార్టీ విధానాలు తనకు ఎంతగానో నచ్చాయని మాజీ కార్పొరేటర్ బాలకొం డయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్బాష పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని చలమారెడ్డి పల్లి నందు మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య మరియు 250 కుటుంబాలు ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, కడప నగర మేయర్ కే.సురేష్ బాబు.ఎమ్మెల్సీలు రామ చంద్రారెడ్డి, రమేష్ యాదవు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ లో చేరారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ బాలకొండ య్య వారి కుటుంబ సభ్యులు బంధు మిత్రులు సుమారు 250 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ విధంగా సామాజిక సేవ చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీలో చేరి పార్టీలోకి వచ్చిన ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటుచేసి పార్టీకి కృషి చేసినవారికి చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక కార్పొరేషన్ కు ఒక చైర్మన్ 13 మంది డైరెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సీపీని నమ్ముకున్న వారందరికీ మంచి మేలు జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు నిత్యానంద రెడ్డి, జమాల్వలి రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పోలీస్ సునీల్ కుమార్ టిటిడి బోర్డు నెంబర్ యానాదయ్య, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగేంద్రప్రసాద్, బండి ప్రసాద్, ఆర్ వి రమణ, రామకృష్ణారెడ్డి, చెన్నయ్య, బాలకృష్ణారెడ్డి, గంగరాజు, బసవరాజు హారం బాబు, అలీ అక్బర్, షంషీర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,కోలా కొండయ్య, జమీల్, నందలూ రు ఫయాజ్ , అస్లాం, షఫీ,గోపాలకృష్ణ, మహిళా నాయకురాలు టిపి.వెంకట్ సుబ్బమ్మ , పత్తి రాజేశ్వరి, మరియులు, ఉమామహేశ్వరి, కృష్ణవేణి,మౌలాని ,సునీత, పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి భౌతిక గాయానికి ఘన నివాళులు అర్పించిన ఆకేపాటి

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల మడితాడు పంచాయతీ వాయల్పాటి వాండ్లపల్లికు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమలరెడ్డి మంత్రి శివారెడ్డి పెద్దనాన్న తిరుమలరెడ్డి పెద్దిరెడ్డి భౌతిక గాయానికి రాజంపేట వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,బి ఎల్ నరసింహారెడ్డి, మడితాడు పంచాయతీ ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి రాంమోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి,లు ఘన నివాళులు అర్పించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘన నివాళులర్పించారు.

# అక్రమంగా ఇసుక రవాణా

### - పెన్నా నదిలో గుడారాలు

### - కన్నెత్తి చూడని అధికారులు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం దేగినివారిపల్లి టక్కోలి పెన్నా నదిలో రాత్రింబవళ్లు తేడా లేకుండా ఇసుక అక్రమ యదేచ్ఛగా రవాణా చేస్తూ వేల రూపాయలు సంపాదిస్తున్న ఇసుక అక్రమ మాఫియాదారులు పెన్నా నదిలో పల్లె ప్రాంతాలకు నడుచుకుంటూ వెళుతున్న వాసులకు మరియు రైతన్నలకు తప్పని ఇబ్బందులుగా మారింది రైతులు బోర్లు వద్ద ఇసుక గోతులు తీయడంతో భూగర్భ జలాలు అంతరించిపోయి రైతు పొలాలకు నీరు లేకుండా పోతుందని రైతులు గోడు వెళ్ళ బోసుకుంటున్నారు. పెన్నా నదిలో పల్లె ప్రాంతాలకు నడుచుకుంటూ తమ గ్రామాలకు వెళ్తున్న ప్రజలకు ఇసుక గోతులు వల్ల ఇబ్బందులు వస్తున్నాయని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతూ ఇసుక డాన్ మాఫియా అక్రమంగా సొమ్ము చేసుకుంటూ విచ్చలవిడిగా పెన్నా నది ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టే ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు జాడ కనపడడం లేదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేశారు ఇసుక మాఫియా డాన్ అరికట్టే అధికారులు లేరా? అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు రాత్రి వేళలో అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకొని అధికారులు ఎవరైనా వస్తే సమాచారాన్ని సేకరించడానికి ఇసుక మాఫియా అక్రమ దారులు ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ అధికారులు జాడ పసిగడుతూ కాపు కాస్తున్నారని అధికారులు ఇసుక మాఫియా అరికట్టాలని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మదనపల్లి అభివృద్ధి చెందాలంటే షాజహాన్ భాష ఎమ్మెల్యేగా గెలవాలి

### టిడిపి,జనసేన నాయకుల పిలుపు

**విశాలాంధ్ర-మదనపల్లి :**మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి హాఫ్ బర్త్ డే షాజహాన్ భాష ఎమ్మెల్యేగా గెలవాలని టిడిపి నాయకులు అన్నారు.ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాను గెలిపించి,అభివృద్ధికి బాటలు వేద్దామని టిడిపి-జనసేన నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం వలసపల్లిలో ఏర్పాటు చేసిన నాయకులు,కార్యకర్తలు సమావేశానికి షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసీపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.ఇక మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.నియోజకవర్గంలో అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే షాజహాన్ బాషాను గెలిపించుకుందామన్నారు.షాజహాన్ బాషా మాట్లాడుతూ వైసిపి అవినీతి పాలనలతో రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. లంచాలు ఇస్తే తప్ప సామాన్యులకు పని జరిగే పరిస్థితి లేదన్నారు.ముఖ్యంగా రెవెన్యూలో అవినీతి పేరుకుపోయిందని,అధికారుల తీరుతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.నియోజకవర్గ సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని,తనను ఆశీర్వదిస్తే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు.మదనపల్లెను అభివృద్ధి చేయడంతోపాటు జిల్లా చేసే బాధ్యతను తీసుకుంటానని స్పష్టం చేశారు.

## గ్లోబల్ ఐకానిక్ అవార్డును అందుకున్న డాక్టర్ యోగేష్ బాబు తుంగా

**విశాలాంధ్ర-పీలేరు:**పీలేరు పట్టణానికి చెందిన డాక్టర్. యోగేష్ బాబు తుంగ కు యాడొక్సియా, స్టెల్లార్ ఫిలిమ్స్, ముంబై వారు"గ్లోబల్ ఐకానిక్" అవార్డు ను ప్రధానం చేశారు. ఈ అవార్డు డాక్టర్ యోగేష్ బాబు తుంగ అకాడమిక్ మరియు మానేజ్మెంట్ విభాగానికి గాను ఫైన్ ఆర్ట్స్, మీడియా, రీసెర్చ్, కమ్యూనికేషన్ రంగాలలో ఆయన అధించిన కృషి ని గుర్తించి వారు ఈ అవార్డును ఇవ్వడం జరిగింది.ఈ అవార్డును మార్చి 30వ తేదీ యుడోక్సియా కామ్ 4 - 2024 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ (హైబ్రీడ్ మోడ్)లో డాక్టర్ యోగేష్ కు ప్రధానం చేయడం జరిగింది.డాక్టర్ యోగేష్ బాబు తుంగ ప్రస్తుతంయుడొక్సియా రీసెర్చ్ యూనివర్సిటీ లో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ చేస్తున్నారు. గతంలో కూడా ఆయనఫైన్ ఆర్ట్స్, మీడియా, రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ రంగాలలో చేసిన సేవలకు గాను పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, బంధువులు, శ్రేయోభిలాషులు డాక్టర్ యోగేష్ బాబు తుంగాను అభినందించారు. వీరి తండ్రి దివంగత రాధాకృష్ణయ్య తుంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేసే ఎంతోమంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దారు.

## వైసిపి నుంచి టిడిపిలోకి భారీ ఎత్తున చేరికలు

**విశాలాంధ్ర-గుర్రంకొండ :** మండలంలోని తరిగొండ గ్రామం మరియు,టి రాచపల్లి గ్రామాల, వైసిపి నాయకులు కార్యకర్తలు ఆదివారం పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా సాధారణంగా టిడిపి కండవ వేసి కిషోర్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు తరిగొండ మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి గ్రామస్తులు టి రాచపల్లి చెందిన జ్యోతి రెడ్డి గ్రామస్తులు చేరడంతో తరిగొండ సింగల్ విండో లో టిడిపి పార్టీ బలోపేతంగా తయారవ్వడం ఆస్కారాలు ఉన్నాయని చర్చించారు. కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా నల్లారి కుటుంబం తమ వెంట ఉంటుందని భరోసా ఇస్తున్నానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి నౌషాద్ చంద్రబాబు మాజీ ఎంపీటీసీ ఏజాబ్ అహ్మద్ జగదీష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి అసమర్థ, అవినీతి పాలనతో ప్రజల జీవితాలు మృగ్యం -టీడీపీ

**విశాలాంధ్ర-పీలేరు :**జగన్ రెడ్డి అసమర్థ, అవినీతి పాలనతో ప్రజల జీవితాలు వెనక బడ్డాయని పీలేరు టీడీపీసీనియర్ నాయకులు, నేత కోటపల్లి బాబు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బాబు రెడ్డి మాటలాడుతు పీలేరు రాష్ట్రాన్ని రాతి యుగం నుంచిస్వర్ణ యుగం వైపు నడిపించే డ్రైవర్ చంద్రబాబు అని కాళహస్తి ప్రజా గళంసభలోచంద్రబాబుతననుతాను ప్రకటించి కొన్నాడని అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు,పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు మీడియా సమావేశంనిర్వహించారు. తాను డ్రైవర్ గా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారని, అనుభవం బాధ్యత గా ఉన్న నేతగామన కోసం చంద్రబాబుచేసే పోరాటంలో మనమంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. జగన్ రెడ్డి అసమర్థ, అవినీతి పాలనతో ప్రజల జీవితాలు వెనక బడ్డాయని,అభివృద్ధి నిలిచి పోయిందని, అన్ని రాష్ట్రాలు జెట్ స్పీడుతో దూసుకుపోతుంటే,మన రాష్ట్రం వెనక బడి పోయిందని,జగన్ రెడ్డి పాలనతో ప్రజల జీవితాలు రివర్స్ అయ్యాయని, మనందరి కోసం దార్శనికుడు చంద్రబాబు యువత భావితరాలకు భరోసా నిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలిచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ యువత భవిత చంద్రబాబు బాధ్యగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీప్రముఖ నేత బాబు రెడ్డి, పురం రామ్మూర్తి, సురేష్ కుమార్ రెడ్డి, లక్ష్మీకర, హేమ చంద్రా రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర, శ్రీనాద్ రెడ్డి, సీవీ రెడ్డి, రెడ్డిశంకర్, భాస్కర, అప్పస్వామి, చంద్రయ్య, గాండ్ల విజయ్ కుమార్, మల్లికార్జున రెడ్డి,వెంకటేష్, హరి, హనీఫ్,షరీఫ్, ప్రసాద్, ముబారక్, చెన్నారెడ్డి కాలనీ హరి, అబ్బ వరం శ్రీనివాసులు,యల మంద శ్రీనివాసులు,రాజశేఖర్, సురేంద్ర, జయచంద్ర, సహదేవ, నాగరాజు, బానుప్రకాశ్, రామకృష్ణ, వెంకట రమణ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి పట్టణంలో పోలీసుల కవాతు

**విశాలాంధ్ర-మదనపల్లి :** పట్టణంలో రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో ఆదివారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలైన ఎస్ఎస్బి ఫోర్స్ కమాండోల ఆధ్వర్యంలో ప్యారా నగర్ మెట్రో కాంప్లెక్స్ మార్పురి వీధి ఇందిరానగర్ కృష్ణానగర్ జుడిషియల్ కాలనీ ప్రశాంత్ నగర్ మాయాబజార్ టిప్పు సుల్తాన్ మైదానం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని సిఐ గారు హెచ్చరిం చారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మదనపల్లి టూ టౌన్ ఎస్ఐ వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరు టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్‌కే తమ మద్దతు

**విశాలాంధ్ర- పీలేరు:**పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కె తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని పీలేరు ఆటో పెయింటర్స్ యూనియన్ సభ్యులు సిరాజ్ బాషా, యం .సెల్వం,ఎన్.ఆదికేశవులు తెలిపారు.ఆదివారం నల్లారి కిషోర్ స్వగృహంలో వెళ్లి ఆయన్ని కలసి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. నల్లారి కిషోర్ వారిందరిని సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతు యువతకు పెద్దపీట తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు.టీడీపీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌస్. బాబ్జి, మున్వర్, హుజూర్, షేర్‌షావల్లి, సయ్యద్, అమీర్ ఖాన్, అల్లా బక్షు,. నూర్ బాషా,ప్రసాద్, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో ఇఫ్తియా విందు

**విశాలాంధ్ర -గుర్రంకొండ :** మండలంలోని చెర్లోపల్లిలో టిడిపి నాయకులు చలమారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇఫ్తియార్ విందును స్థానిక మసీదులో ఏర్పాటు చేశారు. ఆదివారం ఇఫ్తియార్ ఇందులో హిందూ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని రంజాన్ మాసం పవిత్రతను చాటారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలలో ఐక్యత వాతావరణాన్ని కల్పించడంతో స్థానికు లలో రాజకీయాలు వీడి ఐక్యంగా కనబడడం అక్కడి ప్రజలకు సంతోషంగా కలిగింది.

## మిట్స్ విద్యార్థులకు అంతర్జాతీయ బెస్ట్ పెరఫార్మర్ బహుమతి

**విశాలాంధ్ర-మదనపల్లి :** మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు చెన్నై లోని పనిమలర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనపరిచి బెస్ట్ పెరఫార్మెర్ బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో చివరి సంవత్సరం చదువుతున్న మోహన్, నితిన్, శ్యాం ప్రసాద్, దీక్షిత మరియు సింధులు తమ పరిశోధన పత్ర పరిశోధనను వివరించినందుకు గాను బెస్ట్ పేర్మర్ అవార్డును అందుకున్నట్లు వివరించారు. గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కల్పన తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బీజేపీ నేత భగవాన్ పై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు

**విశాలాంధ్ర-మదనపల్లి :**మదనపల్లి పోలీసులు బిజెపి నేతపై ఎన్నికల నియమావలి ఉల్లంఘన కేసు నమోదుచేశారు. కేసు నమోదుపై తాలూకా సిఐ ఎన్. శేఖర్ వివరాల ప్రకారం.. ఏపీ ఉమ్మడి మాజీ చివరి ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మదనపల్లి మీదుగా కలికిరికి శనివారం వెళ్లారు. ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ 9వాహనాలకు అనుమతి తీసుకుని, అనుమతి మేరకు కాకుండా వందల వాహనాలతో వెళ్లి ఎన్నికల నియమావలి ఉల్లంఘించాడు. దీంతో పోలీసులకు మదనపల్లికి చెందిన ఎన్నికల పరివర్తనా నియమావళి నోడల్ అధికారి ఎంపీడీవో భాను ప్రకాష్ ఫిర్యాదు మేరకు బీజేపీ నేత భగవాన్ మీద పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## క్రీస్తు అడుగు జాడల్లో నడవాలి :వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్

**విశాలాంధ్ర-మదనపల్లి :**క్రీస్తు అడుగు జాడల్లో నడవాలని ప్రజలకు వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు.యేసు సమాధిని జయించి గెలిచి..మరణపు ముల్లును విరచిన జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొనడం శుభపరిణామమని మదనపల్లె వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.ఆదివారం ఆరోగ్యవరం,మదనపల్లి జే.సి.యం చర్చిలలో ప్రత్యేక ప్రార్థన, ఆరాధనలో యేసు సమాధిని జయించి గెలిచిన రోజు,మృతుంజయుడై లేచిన రోజు,మరణపు ముల్లును విరచిన రోజు,సమాధి యేసును బందించలేక పోయింది. మరణాన్ని జయించి తిరిగి జన్మించిన రోజే ఈస్టర్.జయ క్రీస్తు ఆరాధనలో పాల్గొని క్రైస్తవ మైనారిటీ ప్రజలకు నిస్సార్ అహ్మద్, యువనాయకులు శశాంక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి ప్రేమ,సంతోషం, సమాదానములతో కూడిన అనురాగాలతో మెలగాలని సందేశం ఇచ్చిన క్రీస్తు అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాషీ,కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, క్రిస్టియన్ మైనారిటీ సోదర,సోదరిమణులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి అతి తక్కువ ఖర్చు తో వైద్యం
### డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలనే ఉద్దేశ్యం తో అకిరా స్కానింగ్ సెంటర్ ను ప్రారం భించామని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. ఆదివారం కడప నగరం తిరుమల హాస్పిటల్ ప్రక్కన అకిరా స్కానింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగర ప్రజలకు మంచి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో డా బోరుగడ్డ రజినీష్ ప్రారంభించడం జరిగిందన్నారు.అందరూ వీరి సేవలువిని యో గించుకోవాలన్నారు.అనంతరం డా బోరుగడ్డ రజినీష్ మాట్లాడుతూ గత కొన్ని సంత్సరాలుగా కడపలో శక్తి డయాగ్నిస్టిక్ సెంటర్ లొ పని చేశాను.ఇప్పుడు సొంతంగా అత్యాధునిక పరికరాల తో అకిరా ఇమేజ్ డయాగ్నిస్టిక్ సెంటర్ ను ప్రతి ఒక్కరికి అతి తక్కువ ఖర్చు తో కడప నగర ప్రజలకు సేవలు అందించాలని అందుబాటులోనికి తెచ్చామన్నారు.ఈ మాజీ కౌన్సిలర్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ బోర్డు చెర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. వినోద్ కుమార్,టౌన్ చర్చి పాస్టర్ మోహన్ బాబు, శ్యాం సన్,లక్ష్మినారాయణ, రమణ,నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమ్మ హెల్పింగ్ హ్యాండ్ కువైట్ మరియు వికసతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మందారం కొత్తపల్లి రవీంద్రారెడ్డి, సుబ్బలక్ష్మిల కుమార్తె బొజ్జిరెడ్డి పూజిత రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా పట్టణంలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించ డం జరిగిందని వికసిత ఫౌండేషన్ సభ్యురాలు దేవిక తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ తన కూతురు పుట్టినరోజు కోసం అన్నదానం చేయడం సంతోషకరం అని, ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులు సంధర్భంగా పేదవారికి అన్నదానం చేయడం మంచిదని అన్నారు.

## బీసీల పార్టీ టీడీపీ
### కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో బీసీ ప్రజాచైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయసభ జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిలు మాట్లాడుతూ బీసీల పార్టీ అంటే టీడీపీ పార్టీ అని బీసీలందరూ టీడీపీవైపే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్యానిర్వాహన కార్యదర్శి సీఎం సురేష్నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## రైతుపై హత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి) గాయపడ్డ బాధిత రైతును కుటుంబీకులు స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో తిరుపతికి రిఫర్ చేశారు.. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా గతంలో మదనపల్లి మండలం బెంగళూరులోనే రెడ్డి ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద ఓ యువకుడి ని దారుణంగా హత్య చేసి తల నరికి వేరు చేసిన కేసులో ముద్దాయిగా నరికిన వ్యక్తి ఉన్నట్లు సమాచారం.

# గెలుపే లక్ష్యంగా శ్రమించాలి: భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: మే 13వ తేదీన జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యం దిశగా పార్టీ నాయకులు, కార్య కర్తలు శ్రమించాలని తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి నన్ను నమ్మి నాతో నడిచారు. మీ నమ్మకమే నన్ను ఈ రోజు కడప పార్లమెంట్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ ఎంపిక చేసిందని అన్నారు. కూటమిలో భాగంగా అసెంబ్లీ సీటు బీజేపికి కేటాయించడం జరిగిందని, ఇన్ని రోజులు మనం చేపట్టిన కార్యక్రమాలు, నిరసనలు, పాదయాత్ర ఒక లెక్క, ఇక 43 రోజులు మనం చేపట్టే ప్రతి కార్యక్రమాలు, ప్రచా రాలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐ టిడిపి శ్రేణులు సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కడప పార్లమెంట్, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో టీడిపి, బీజెపి, జనసేన నాయకులు సమిష్టిగా ప్రజల్లోకి వెల్లాలని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తేనే గండికోట ప్రాజెక్టు ముంపు సమస్యలు, అన్నదాతల సమస్యలు, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు నీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, కోడూరు ఎంపీటీసీ రాముమునిరెడ్డి, గోరుశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల విజయానికి కృషి
### త్రిశూల వ్యూహం అమలు: జనసేన అధికార ప్రతినిధి వివేక్‌బాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనను అంతం చేయడానికి త్రిశూల వ్యూహంతో తెదేపా, భాజపా, జనసేన కూటమి పని చేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక తెదేపా కార్యాలయంలో కడప పార్లమెంటు టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు దుశ్శాలువలు, పూలమాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార నిర్వహణ, ఇతరత్రా అంశాలపై కొద్దిసేపు చర్చ జరిగింది. అనంతరం వివేక్ బాబు విలేకరులతో మాట్లాడుతూ మూడు పార్టీల కలయిక రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తుందన్నారు. వైకాపా అవినీతి, అసమర్థపాలనపై ప్రజల్లో ఎండగడతామన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పని చేస్తుం దన్నారు. కడప ఎంపీగా భూపేష్‌రెడ్డి విజయానికి జనసైనికులు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని చూస్తున్న వైసీపీకి ప్రజలే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో సైతం అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించబోతు న్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
### కడప డిఎస్పీ ఎం.డి షరీఫ్

విశాలాంధ్ర -కడప : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఆదివారం సాయంత్రం కడప నగరంలోని టూ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో నకాష్, అగాడి, సాయిపేట, వక్కల పేట, అల్మాస్ పేట లోని ప్రధాన రహదారుల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతి భద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు కడప డి.ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప టూ టౌన్ సి.ఐ జి.ఇబ్రహీం, చిన్నచౌకు సి.ఐ నరసింహారెడ్డి, తాలూకా సి.ఐ తిమ్మయ్య, ఎస్.ఐ లు రంగ స్వామి, మధుసూదన్ రెడ్డి, రవికుమార్, సంజీవ రాయుడు, మహమ్మద్ రఫీ, ఎం.ఏ.ఖాన్, చంద్ర మోహన్, తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం అందింది,,, పల్లె పల్లెనా అభివృద్ధి అడుగులు వేసిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని గువ్వల హరిజనవాడ, వడ్డెపల్లె, పోల్ రెడ్డిగారిపల్లె, మంగల పల్లె, పాత అనుంపల్లె, రోడ్డులో అనుంపల్లె, భోగ్యంపల్లె, మల్లయ్యగుంటపల్లె, అన్నంరాజుగారిపల్లె, గొళ్ళ వాండ్లపల్లె,కుమ్మరపల్లెలలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరిస్తూ, మరింత మెరుగైన పాలన కోసం, మరిన్ని సంక్షేమ ఫలాల కోసం మరో మారు జగనన్నను ఆశీర్వదించాలని, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి లను మరో మారు ఆశీర్వదించాలని శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థించారు.

**పెన్షన్ పై చంద్రబాబు కుట్ర...:** చంద్రబాబు అండ్ కో వారి ఒత్తిడికి తలొగ్గి వాలంటీర్లు సంక్షేమ పథకాలు పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం బాధాకరమంటూ అవ్వా తాతలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీరుతో అవ్వాతాతలు, వికలాంగులు, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారులు బలవుతున్నామంటూ, ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని సమీక్షించాలని, వృద్ధులు, వికలాంగులకు అవస్థలు లేకుండా చూడాలని కోరారు. వాలంటీర్ల సేవలు నిలిపివేయించిన నీచుడు చంద్రబాబు అంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పెత్తందారీ పోకడలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వృద్ధులు, వివిధ వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వంలో చూడలేదన్నా...:** జగనన్న ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలను తాము ఏ ప్రభుత్వంలో చూడలేదని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట శిబ్యాల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా శిబ్యాల గ్రామంలోని 1870 కుటుంబాలకు కుల, మత, వర్గం, రాజకీయాలకతీతంగా రూ.20 కోట్ల మేర లబ్ది చేకూరడంపై ఇంటింటా ఆనందం వ్యక్తం చేశారు. ఈ పథకాల ద్వారా ఎంతో లబ్ది పొందిన తాము జగనన్నకు ఓట్లు వేసి, మరో సారి సీఎం ను చేసి రుణం తీర్చుకుంటామంటూ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కి వివరించడం విశేషం.

**జిల్లా కేంద్రం ఏర్పాటుతో పట్టణ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు...:** రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయంటూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి గ్రామీణ యువత హర్షం వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రం ఏర్పాటులో మీ కృషి అభినందనీయమంటూ శ్రీకాంత్ రెడ్డి ని ప్రశంసించారు. నూతన జిల్లా ఏర్పాటుతో హోటల్స్, ఇతర వ్యాపార అభివృద్ధి, విద్యాసంస్థల ఏర్పాటు, పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మీ కృషితో నియోజక వర్గంలో రానున్న రోజుల్లో కృష్ణా జలాల పారుదలతో వ్యవసాయం పండుగలా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహంతో పాడి రైతు కుటుంబాలకు మెండుగా ఉపాధి అవకాశాలు లభించాయని గ్రామీణ యువత ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, డా సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి నారాయణరెడ్డి, సర్పంచ్ నాగవేణి నాగేశ్వరావు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి, జిల్లావ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, శంకరన్నపగడల.సాయిరాం, నాగరాజు, రఘునాధ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్, శ్యామ్ధ్, నరసింహులు, శంకర్ రెడ్డి, భద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమతో ఉపాధి

**ఉద్యోగాల కల్పనే రాజకీయ అజెండా-యువత బాసటగా నిలవాలి: తెదేపా ఎంపీ అభ్యర్థి భూపేష్**

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశా లు కల్పించేలా తాను తప్పక కృషి చేస్తానని కడప పార్లమెంటు (ఎంపీ) తెదేపా అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులతో భూపేష్ భేటీ అయ్యారు. ప్రచార వ్యూహంపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత నిరుద్యోగులను ఊరిస్తున్న ఉక్కు పరిశ్రమ స్థాపన కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో సాధ్యమవుతుందని ఆయన నొక్కివొక్కాణించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల మిగులు పనులను పూర్తి చేయడంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు తాము కంకణబద్దులమై ఉన్నామని ఉద్ఘాటిం చారు. తద్వారానే జిల్లా అటు వ్యవసాయకంగానూ ఇటు పారిశ్రామికంగానూ అభివృద్ధి సాధించడం జరుగుతుంద న్నారు. కడప పార్లమెంటు పరిధి లోని అసెంబ్లీ నియోజక వర్గాల కూటమి అభ్యర్థుల తో సమన్వయంతో వ్యవహరిం చడం ద్వారా జరగనున్న ఎన్నికల్లో ఈ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు జాగురూకతతో మెలగు తూ సైనికుల్లా పనిచేయాల్సి ఉందని సూచించారు. ఉక్కు పరిశ్రమ స్థాపన ఏకైక రాజకీయ ధ్యేయంగా ముందుకు సాగుతానని కడప పార్లమెంటు పరిధిలోని యువత తనకు అండగా నిలవాలని భూపేష్ వినతి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్‌తో పాటు కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## మీ దిశానిర్దేశమే నాబలం : జనసేన అభ్యర్థి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మీ దిశానిర్దేశమే నాబలం అని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి యనమల భాస్కర్ రావు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, రైల్వేకోడూ రు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపా నందరెడ్డిని కలసి శాలువా కప్పి పూలబొకే అందజేసి హృద య పూర్వక శుభాకాంక్షలు తెలిపి కొనియాడారు. భాస్కర రావు రెండు చేతులు జోడించి నమస్కారం చేసి సంస్కారా నికి నిదర్శనంగా నిలిచారు. మీ అందరి సహాయ సహకారా లతో ప్రచారంలో ముందుకు పోతానన్నారు. మీ అమూల్య మైన సూచనలు సలహాలు పాటించి అందరితో కలిసి సమ న్వయంతో పనిచేసి విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలను బోధించాలి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులకు విలువలను బోధించాలని మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎస్ వి రమణ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని పించనర్ల సంఘం భవనము లో ఆదివారం ఏర్పాటుచేసిన నెలవారి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆత్మీయ కమిటీ ఏర్పాటు చేయాలని, దీనివల్ల మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా మానవత సేవా సంస్థ చైర్మన్ కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, విశ్వనాథరెడ్డి, కృష్ణమూర్తిలు సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం తల్లిదండ్రులు లేని అఫ్రీన్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినికి రమణారెడ్డి 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే మానవతా సంస్థ కమిటీ సభ్యుడు వెంగళరెడ్డి కూడా అఫ్రీన్ విద్యార్థినికి వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## గంగమ్మకు చల్ల పోసిన మహిళలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని ప్రజలు చల్లంగా ఉండాలంటూ ఒంటిమిట్ట నడివీధి గంగమ్మకు ఆదివారం వేకువజామునే చల్ల పోశారు. ఆచార సాంప్రదాయం ప్రకారం గంగజాతర ఉగాదికి ముందు గురువారం రావడం ఆనవాయితీ. దాని సాంప్రదాయం ప్రకారం ఆదివారం చల్ల పోయడం ఒంటిమిట్ట గ్రామ ప్రజల ఆనవాయితీ. ఆదివారం ఒంటిమిట్ట గ్రామంలోని మహిళలు వేకువజామునే పెరుగు, అన్నము కలుపుకొని బోనాల ద్వారా ఎత్తుకొని గ్రామస్తులకు చల్ల పోయడం జరిగింది. ఈ సందర్భంగా గంగజాతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాడిపంటలు బాగుండాలంటే వర్షాలు సమృద్ధిగా కురవాలనే ఉద్దేశ్యంతో ఆదివారం గంగమ్మతల్లికి చల్ల పోశామని వారు తెలిపారు. అలాగే బుధవారం సాయంత్రం నుంచి గురువారం రాత్రి వరకు గంగజాతర ఉంటుందని వారు తెలిపారు. బుధవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆసాది కథలతో మొదలై గురువారం వేకువజామునే గంగమ్మతల్లి వస్తుందని గంగమ్మకు ఎదురుపొంగళ్లు, బలులు ఉంటాయన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి వృషభ రాజములచేత బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. ఈ జాతరను గ్రామ ప్రజలు ప్రశాంతంగా జరుపుకొని గంగమ్మతల్లి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగజాతర ఉత్సవ కమిటీ సభ్యులు అంగడాల వెంకటసుబ్బయ్య, మన్నేరు నరసయ్య, మన్నేరు చెంచప్ప, గుర్రంకొండు శీను, ఉగ్గురారపు వెంకటరమణ, గుర్రంకొండు భాస్కర్, పసుపులేటి మల్లికార్జున, మోదగల నరసింహులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# శాంతి సమాజ నిర్మాణమే మానవత యొక్క లక్ష్యం

విశాలాంధ్ర-చెన్నూరు : శాంతి సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆ దిశగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పనిచేస్తు న్నారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు జి ఎన్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో నెలవారి సమీక్ష సమావేశం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని కొండ పేట గ్రామానికి చెందిన ఉండేల చంద్రఓబుల రెడ్డి కుమారుడు ఉండేల ఓబుల్ రెడ్డి ఐఐటి జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 47వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఓబుల్ రెడ్డి తల్లిదండ్రులకు సంస్థ సభ్యులు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహంతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు శాంతిరథం, బాడీఫ్రీజర్స్, వాహనాలు వితరణ చేసిన వారిని వారు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గత 20 సంవత్స రాలుగా అనాధ శవాల కు అంత్య క్రియలు నిర్వహిస్తున్న ఆటో బాబును వారు సత్కరిం చారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ మం డల శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి ఏటా బాగా చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు ఇచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవ సంస్థకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి సంస్థను మరింత ముందుకు తీసుకుపోయే విధంగా తమ ప్రోత్సాహాన్ని అందించాలని సంస్థ కొరకు దాతలు అందరు కూడా సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మ రాజేంద్రప్రసాద్ రెడ్డి, మండల శాఖ శాశ్వత అధ్యక్షులు పెద పల్లె జయభారత్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, ఆవుల బసిరెడ్డి, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో పనిచేయడం నా అదృష్టం

**విద్యాశాఖ నుండి మాతృ శాఖకు (వ్యవసాయ శాఖ) బదిలీ : డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి**

విశాలాంధ్ర - కడప : జిల్లా విద్యాశాఖ - సమగ్ర శిక్ష ప్రాజెక్టులో జిల్లా ప్రాజెక్టు అధికారిగా డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సుమారు ఐదు సంవత్సరాలుగా తనదైన ముద్ర వేసుకొని విద్యాశాఖ పథకాలను సమర్థవంతం గా నిర్వహించి ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మనబడి నాడు నేడు ద్వారా అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో ఆయన పాత్ర కీలకం అదేవిధంగా కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలలో బాలికల నాణ్యమైన విద్యాబోధనలో మరియు ఆ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మోటివేషనల్ సందేశాన్ని ఇవ్వడంలో ఆ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ,నమ్మకాన్ని కలిగిస్తూ అవసరమైన వసతులు, నాణ్యమైన భోజనము మరియు మౌలికోసతులు కల్పించడంలో ఆయన పాత్ర ఎనలేనిది.అదేవిధంగా విద్యాశాఖ ప్రతి కార్యక్రమం లో కీలకంగా పాల్గొంటూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అదేవిధంగా ప్రజల మననలు పొందడమే కాకుండా జిల్లా విద్యాశాఖ నుండి వరుసగా 5 సార్లు ఉత్తమ జిల్లా అధికారిగా జిల్లా కలెక్టర్ నుండి ప్రశంస పత్రాలు అందుకున్నారు.కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో ప్రాణాలను సైతం తెగించి ఎంతో మంది అభాగ్యులను, నిరాశ్రయులను, భవన కార్మికులను అక్కున చేర్చుకొని ఆయన చేసిన సేవలు మరువలేనివి.ఒక జిల్లా అధికారిగా సంగీతంలో, సాహిత్యంలో ,జానపద కళా రంగంలో ఎంతో ప్రావీణ్యం పొంది ఆధ్యాత్మిక విషయాల పైన మక్కువ చూపుతూ నేటి సమాజంలో ఎంతో మందికి ఆదర్శప్రా యంగా నిలుస్తూ నేడు విద్యా శాఖ నుండి మాతృ శాఖ అయినటువంటి వ్యవసాయ శాఖలో వ్యవసాయ సహాయ సంచాలకులుగా పదవీ బాధ్యతలు అందుకోబోతున్నారు ఈ సందర్భంగా డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలుగా విద్యాశాఖ- సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేయడం నా అదృష్టంగా భావిస్తూ విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సహకారాలు మరువలేనివి అదేవిధంగా సమగ్ర శిక్షలో పనిచేసే సిబ్బంది సహకారం మరియు పనితీరును ప్రశంసిస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశా రు. అదే విధంగా నా తోటి జిల్లా అధికారులకు గౌరవ జిల్లా కలెక్టర్‌కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## సేవా రత్నం రాజా శరత్ బాబు

**ఘన నివాళులర్పించిన మానవత సేవా సంస్థ**

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాజా శరత్ బాబు అకాల మరణం రాజం పేట వాసులకు తీరనిలోటని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఆదివారం ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక జవుళీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజా శరత్ బాబు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వివిధ సంస్థల ద్వారా పట్టణంలోని వేలాది మందికి తన సేవలనందించిన సేవారత్నం రాజా శరత్ బాబు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పోకల ప్రభాకర్, సంస్థ అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి యూపీ రాయుడు, ప్రతి నిధులు శివరాజు, నందకిషోర్, వేణు గోపాల్ నాయుడు, గంగనపల్లి వెంకట రమణ, అరవ రమణయ్య, హెల్పింగ్ హాండ్స్ అధినేత పలుకూరి వెంకట రమణ, సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యా యులు జితేందర్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-లింగాల: పవిత్రమాసం రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లింసోదరులకు ఆదివారం లింగాల లో వైసీపీ నాయకుడు, ఆ పార్టీ జిల్లా పార్లమెంటరీ యూత్ వింగ్ సెక్రటరీ కేశంరెడ్డి శివకుమార్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ప్రజలకు ముస్లింలకు మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కస్తూరి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు బృందం తరలిపోయి కలికిరి లోని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైల్వే కోడూరు నియోజ కవర్గ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. అన్నమయ్య జిల్లాగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా జరుగు తున్న సార్వత్రిక 2024 ఎన్నికలలో విజయానికి వ్యవహరించా ల్సిన తీరుపై వ్యూహాత్మకంగా ముందు కు వెళ్లి ఎత్తు గడలపై చర్చించారు. అందరం బాగా కష్టపడి సమర్థవంతం గా పనిచేసి ఉమ్మడి అభ్యర్థుల విజయా నికి కృషి చేద్దామని నిర్ణయం తీసుకున్నారు.